వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

యువత స్వశక్తితో ఎదుగాలి

- మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్

కొండమల్లేపల్లి, మార్చి 17 : యువత స్వశక్తితో ఎదుగాలని బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. మండలంలోని చింతకుంట్ల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కార్తీక్ స్వాతి ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్ ప్లాంట్‌ను సోమవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. గ్రామీణ ప్రాంతంలో వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం రవీంద్రకుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమావత్ దస్రూనాయక్, రైతుబంధు మాజీ మండలాధ్యక్షుడు కేసాని లింగారెడ్డి, మండల యువజన అధ్యక్షుడు రమావత్ తులసీరాం నాయక్, బోడ్డుపల్లి కృష్ణ, ఇస్లావత్ అభిషేక్‌నాయక్, రమావత్ రమేశ్ నాయక్, వెంకటేశ్, హరికృష్ణ, పిల్లి రమేశ్, ఎటెల్లి రాంబాబు, షేక్ ఇస్మాయిల్, తరి గోవర్ధన్, కొమ్ము ఉదయ్, కొర్ర బీమా నాయక్, జగ్రు బావోజీ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీ

ఎరువుల దుకాణంలో తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారి

దామరచర్ల, మార్చి 17 : మండలంలోని ఎరువుల దుకాణాలను విజిలెన్స్ అధికారులు సోమవారం తనిఖీ చేశారు. మండల కేంద్రంలోని లక్ష్మీతిరుపతమ్మ ఎరువుల దుకాణంలో విజిలెన్స్ సీఐ ఎస్‌కే గౌస్ స్టాక్, రికార్డులను పరిశీలించారు. ఇన్వాయిస్, రశీదు పుస్తకాలను పరిశీలించారు. కార్యక్రమంలో ఏఓ ఎం.రుషేంద్రమని, ఏఈఓ సైదులు, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

టీబీ పట్ల అప్రమత్తంగా ఉండాలి : కల్యాణ్ చక్రవర్తి

కార్మికులకు అవగాహన కల్పిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ కల్యాణ్

మర్రిగూడ, మార్చి 17 : టీబీ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా క్షయ నివారణ అధికారి డా.కె.కల్యాణ్ చక్రవర్తి అన్నారు. మండలంలోని శివన్నగూడెం సబ్ సెంటర్ పరిధిలో ఉన్న రిజర్వాయర్‌లో సోమవారం ఉచిత టీబీ క్యాంపును నిర్వహించి అందులో పనిచేసే కార్మికులకు పరీక్షలు నిర్వహించారు. 63 మంది కార్మికులకు పరీక్షలు చేసి లక్షణాలున్న వారికి సూచనలు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా.దీపక్, జిల్లా కోఆర్డినేటర్ డా.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులు : డీఎస్పీ

విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ రాజశేఖర్‌రాజు

మిర్యాలగూడ, మార్చి 17 : ఉపాధ్యాయులే విద్యార్థులకు మార్గదర్శకులని డీఎస్పీ రాజశేఖర్ రాజు అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థులకు నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ధీరావత్ ధర్మానాయక్, ఎంఈఓ బాలూనాయక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్‌రెడ్డి, భవాని, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడికి పరామర్శ

బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిని పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నార్కట్‌పల్లి, మార్చి 17 : మండలంలోని బెండలపాడ్ బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు వంగాల సైదులు అనారోగ్యంతో ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటుండగా సోమవారం జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్‌రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్‌రెడ్డి పరామర్శించి ఆర్థికసాయం అందించారు. వారివెంట మాజీ ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, మాజీ సర్పంచ్ శేఖర్‌రెడ్డి, నాయకులు ఒంగోలు రామదాసు, జలంధర్, సురేందర్ ఉన్నారు.

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

నల్లగొండ సిటీ, మార్చి 17 : కనగల్ మండలం బుడమర్లపల్లి సమీపంలో సోమవారం వ్యక్తి ప్రమాదవశాత్తు ట్రాక్టర్ కింద పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని బోయినపల్లికి చెందిన కడారి వెంకటేశం (45) అదే గ్రామానికి చెందిన పగిళ్ల యాదయ్యకు చెందిన ట్రాక్టర్ నడుపుతూ అన్‌లైన్ ఇసుక రవాణా చేస్తుంటాడు. సోమవారం ఉదయం ఇసుక లోడ్ చేసుకుని అన్‌లోడ్ కోసం వెళ్తుండగా బుడమర్లపల్లి సమీపంలో డీజిల్ అయిపోవడంతో పక్కకు నిలిపాడు. ట్రాక్టర్ వెనుక డోర్ ఊడిపోవడంతో పక్కనే ఉన్న మరో డ్రైవర్ లింగస్వామి సాయంతో సరిచేస్తుండగా వాహనం ముందుకు కదిలింది. దాన్ని ఆపడం కోసం వెంకటేశం స్టీరింగ్ పట్టుకునేందుకు బ్యాటరీపై కాలు పెట్టి ట్రాక్టర్ ఎక్కబోయాడు. కాలు జారీ అదే ట్రాక్టర్ కింద పడిపోవడంతో టైరు అతని తలపై నుంచి వెళ్లి తీవ్ర గాయాలై అక్కడిక్కడే మృతి చెందాడు. వెంకటేశం కుమారుడు శివ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విష్ణుమూర్తి తెలిపారు.

తిప్పర్తి తాసీల్దార్‌గా పరశురామ్

తిప్పర్తి, మార్చి 17 : మండల తాసీల్దార్‌గా పరశురామ్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక్కడ తాసీల్దార్‌గా విధులు నిర్వహిస్తున్న స్వప్న నల్లగొండ కలెక్టరేట్‌గా బదిలీ కాగా.. హైదరాబాద్‌లోని సెక్రటేరియట్‌లో పని చేస్తున్న పరశురామ్ తిప్పర్తికి బదిలీ అయ్యారు. సోమవారం ఆయన బాధ్యతలు స్వీకరించగా సిబ్బంది శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

మర్రిగూడ ఏఓగా సాహస్

మర్రిగూడ, మార్చి 17 : మండల వ్యవసాయాధికారిగా ఎం.సాహస్ స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సోమవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లాలో ఏఈఓగా పనిచేస్తున్న సాహస్ టీజీపీఎస్సీ నిర్వహించిన పరీక్షలో అగ్రికల్చర్ ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించి ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఏఓ హేమలత దేవరకొండకు బదిలీ అయ్యారు.

పంట మార్పిడిపై రైతులకు అవగాహన కల్పించాలి

- భూగర్భ జలాలు తగ్గుతున్నందున ఆరుతడిపై దృష్టి సారించాలి
- విద్యార్థులకు యూనిఫామ్స్ సిద్ధం చేయాలి
- మఖానా పంట వల్ల ఉపయోగాలను రైతులకు తెలియజేయాలి
- అధికారులతో కలెక్టర్ ఇలా త్రిపాఠి

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్లగొండ, మార్చి 17 : భూగర్భ జలాలు తగ్గడంతో వచ్చే సీజన్‌లో వరి పంటకు సాగు నీరు సరిపోయే అవకాశం లేనందున రైతులు ఆరు తడి పంటలు, ఉద్యాన పంటలపై దృష్టి సారించాలని, ఆ దిశగా వారిని అవగాహన పర్చాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి అనంతరం ఆమె ఆయా శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. వచ్చే వానకాలం సీజన్‌కు ముందే ఏ రైతు ఏ పంట వేస్తున్నారో తెలుసుకొని పూర్తిగా వరి వైపు వెళ్లకుండా ఇతర పంటలు కూడా వేసుకోవాలని ప్రత్యేక అధికారులతో కలిసి వ్యవసాయాధికారులు రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జూన్-12 లోపు విద్యార్థులకు యూనిఫామ్స్ సిద్ధం చేయాలని విద్యాశాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులను ఆదేశించారు. స్పందించిన డీఆర్డీఓ శేఖర్‌రెడ్డి జిల్లాలో 1,180 పాఠశాలల్లో 70,253 మంది విద్యార్థులకు విద్యార్థులకు యూనిఫామ్స్ కుట్టేందుకు 1,180ఎస్‌హెచ్‌జీలను ఎంపిక చేసి ఒక్కో ఎస్‌హెచ్‌జీలో 70 యూనిఫామ్స్ కుట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. బీహార్ రాష్ట్రంలో మఖానా పంటలను ఎక్కువగా పండిస్తున్నారని, ఇందులో కాల్షియం ఉంటున్నందున దీనిపై అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్‌లో ఈ పంటకు విలువ ఉందన్న ఆమె త్వరలో నల్లగొండ, కట్టంగూర్, తిప్పర్తి, కొండమల్లేపల్లి, చందంపేట మండలాల్లో ఈ పంటపై అవగాహన ప్రదర్శన ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, ప్రత్యేక కలెక్టర్ నటరాజ్, డీఆర్ఓ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

అత్యున్నత స్థానం సాధనే లక్ష్యంగా పెట్టుకోవాలి : కలెక్టర్

సమాజంలో అత్యున్నత స్థానాన్ని సాధించడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు. సాంఘీక సంక్షేమ వసతి గృహాల్లో ఉంటూ ఈ నెల 21వ తేదీ నుంచి పదో తరగతి పరీక్షలు రాయబోతున్న విద్యార్థులకు సోమవారం కలెక్టరేట్‌లోని ఉదయాదిత్య భవన్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొని పలు సూచనలు చేశారు. అలాగే స్మార్ట్ వర్క్, హార్డ్ వర్క్ చేస్తూ 10జీపీఏ సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకోని రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సోషల్ వెల్ఫేర్ డీడీ కోటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

జిల్లాలో పలువురికి హాస్టల్ వెల్ఫేర్ వార్డెన్ ఉద్యోగం


శంకర్‌రెడ్డి నరసింహ హరీశ్ కవిత

కట్టంగూర్, మార్చి 17 : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ సోమవారం వెల్లడించిన ఫలితాల్లో మండలంలోని పామనుగుండ్ల గ్రామానికి చెందిన గుజ్జుల శంకర్‌రెడ్డి హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. 300 మార్కులను గానూ 198.48 మార్కులు సాధించి ఉద్యోగం పొందాడు.

పెద్దవూర : మండలంలోని నాయనవాని కుంట గ్రామానికి చెందిన కొట్టె నరసింహ యాదాద్రి జోన్‌లో 5వ ర్యాంక్ సాధించి హాస్టల్ వెల్ఫేర్‌లో కొలువు సాధించాడు.

త్రిపురారం : మండల కేంద్రానికి చెందిన పొనుగోటి హరీశ్ 300 మార్కులకు 199.16మార్కులు సాధించి రాష్ట్ర స్థాయిలో 121వ ర్యాంక్, జోన్ స్థాయిలో 37వ ర్యాంక్ సాధించి వార్డెన్ ఉద్యోగానికి ఎంపికయ్యాడు. అదేవిధంగా మండలంలోని సత్యంపాడు గ్రామానికి చెందిన మెగావత్ కవిత కూడా హాస్టల్ వార్డెన్ కొలువు సాధించారు.

18 ఏండ్లు నిండిన యువత ఓటు నమోదు చేసుకోవాలి

- రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న రిటర్నింగ్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు

చండూరు,మార్చి 17 : 18 ఏండ్ల నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని నియోజకవర్గ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో సోమవారం గుర్తింపు పొందిన వివిధ పార్టీ నాయకులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఓటు హక్కు నమోదు నిరంతరం ప్రక్రియ అన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా పార్టీ నాయకులు సహకరించాలని కోరారు. అనంతరం వారికి మండలంలో పోలింగ్ కేంద్రాలు, బూతులు సంఖ్య తెలియజేశారు. తాసీల్దార్ దశరథ, మాజీ ఎంపీపీ తోకల వెంకన్న, వివిధ పార్టీల నాయకులు కొరిమి ఓంకారం, ముదిగొండ అంజనేయులు, ఎండి షరీఫ్, బొడ్డు వెంకటేశ్వర్లు, ధనంజయ పాల్గొన్నారు.

అనుమతి లేని ప్లాట్లను తొలగించాలని అదనపు కలెక్టర్‌కు వినతి

ఏసీ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందిస్తున్న నర్సింగ్‌భట్ల గ్రామస్తులు

నల్లగొండ రూరల్, మార్చి 17 : నర్సింగ్‌భట్ల గ్రామ పరిధిలో వ్యవసాయ భూములకు అనుకొని ఉన్న గ్రామకంఠం భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా చేసిన ప్లాట్లను తొలగించాలని కోరుతూ సోమవారం నర్సింగ్‌భట్ల గ్రామస్తులు అదనపు కలెక్టర్ శ్రీనివాస్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ భూమిని రెవెన్యూ అధికారులు గతంలో పరిశీలించి గ్రామ కంఠంగా గుర్తించినట్లు తెలిపారు. ప్లాట్లు చేసి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. వినతి పత్రం అందించిన వారిలో చామకూరి తిరుమలేశ్, మాదగోని సత్తయ్య, పుట్ట చంద్రయ్య, చామకూరి మహేశ్, నకిరేకంటి లింగస్వామి, గుండెబోయిన సైదులు, చామకూరి బాలరాజు, ఎడ్ల నాగరాజు, ఎడ్ల రవి, లింగస్వామి, బొమ్మగోని సైదులు పాల్గొన్నారు.

విజయవిహార్ పార్కులో అగ్ని ప్రమాదం

పార్కులో మంటలు ఆర్పుతున్న సిబ్బంది

నందికొండ, మార్చి 17 : నాగార్జునసాగర్ హిల్‌కాలనీలోని విజయ విహార్ ఆవరణలో ఉన్న పార్కులో సోమవా రం అగ్ని ప్రమా దం చోటు చేసుకున్నది. సిబ్బంది పార్కులో ఉన్న చెత్త తగులబెట్టగా అది రగులుతూ ఎండుగడ్డికి అంటుకొని విజయవిహార్ ప్రారంభంలో ఉన్న పార్కు అంతా వ్యాపించింది. సిబ్బంది అప్రమత్తమై మంటలను అదుపు చేశారు. జనరేటర్ వరకు మంటలు వ్యాపించకుండా సిబ్బంది ఆర్పేశారు. లేకుంటే జనరేటర్ కాలిపోయేది.

గణిత శిక్షణకు హాజరైన వివిధ రాష్ట్రాల డిగ్రీ విద్యార్థులు, చిత్రంలో వీసీ, ప్రొఫెసర్లు

విద్యార్థులు గణితంపై పట్టు సాధించాలి

- ముంబై ఐఐటీ ప్రొఫెసర్ శివాజీగణేశన్, ఎంజీయూ వీసీ

రామగిరి, మార్చి 17 : సకల శాస్త్రాలకు గణితం మూలమని, విద్యార్థులు డిగ్రీ స్థాయిలోనే గణితంపై పట్టు సాధించి ఉత్తమ పరిశోధనలు చేయాలని ముంబై ఐఐటీ ప్రొఫెసర్ శివాజీగశన్ సూచించారు. నల్లగొండలోని ఎంజీ యూ డిపార్ట్‌మెంట్ ఆఫ్ మ్యాథమెటిక్స్ ఆధ్వర్యంలో ఎంటీటీఎస్ ట్రస్ట్, నేషనల్ బోర్డు ఫర్ హయ్యర్ మ్యాథమెటిక్స్ సహకారంతో ఎంజీయూలో ఆరు రోజుల పాటు నిర్వహించే రెసిడెన్షియల్ శిక్షణ సోమవారం ప్రారంభమైంది. దీనికి ఆయన ప్రత్యేక శిక్షకుడిగా హాజరై మాట్లాడారు. గణిత సబ్జెక్టులోని ఆల్‌జీబ్రా, రియల్ ఎనాలసిస్‌పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎంజీయూ వీసీ ప్రొఫెసర్ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో ముందుకు సాగుతూ సబ్జెక్టుపై నైపుణ్యం పెంచుకోవాలన్నారు. శిక్షణ కోఆర్డినేటర్, ఎంజీయూ గణిత విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ జి.ఉపేందర్‌రెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల నుంచి డిగ్రీ ద్వితీయ సంవత్సర విద్యార్థులు ఆన్‌లైన్‌లో శిక్షణ కోసం దరఖాస్తులు చేసుకున్నారన్నారు. వాటిని పరిశీలించి 51మంది విద్యార్థులను ఎంపిక చేసినట్లు తెలిపారు. తొలిసారి ఎంజీయూలో పూర్తి స్థాయి రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణకు సహకరిస్తున్న ఎంజీయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ అల్వాల రవి, హాస్టల్ డైరెక్టర్ డాక్టర్ దోమల రమేశ్‌కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. అనంతరం శివనాడు యూనివర్సిటీ నూఢిల్లీ ప్రొఫెసర్ సత్యనారాయణరెడ్డి, ఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ సుకుమార్ వివిధ అంశాలపై తొలి రోజు శిక్షణ ఇచ్చారు. ఎంజీయూ గణిత విభాగం అధిపతి డాక్టర్ పసుపుల మద్దిలేటి అధ్యక్షతన జరిగిన శిక్షణలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్, ఎంజీయూ గణిత విభాగం అధ్యాపకురాలు హైమావతి, శ్రీనివాస్, కిరణ్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రామచంద్రం పాల్గొన్నారు.

రాష్ట్ర ఆర్థిక స్థితి యువతపై ఆధారపడి ఉంది

- ప్రొఫెసర్ పురుషోత్తం

సదస్సు కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రొఫెసర్లు

మిర్యాలగూడ, మార్చి 17: రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ముందడుగు వేయాలంటే యువత తమ బాధ్యతను తెలుసుకొని నడుచుకోవాలని తెలంగాణ ఉన్నత విద్యామండలి ఉపాధ్యక్షుడు, ప్రొఫెసర్ ఈ.పురుషోత్తం అన్నారు. స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.ఉపేందర్ అధ్యక్షతన ఐసీఎస్ఎస్ఆర్ ఆధ్వర్యంలో అర్థశాస్త్ర విభాగంలో మొదటిసారిగా నిర్వహిస్తున్న 'గ్రోత్ పొటెన్షియాలిటీస్ ఇన్ తెలంగాణ స్టేట్- ప్రాస్పెక్టస్ అండ్ ఛాలెంజస్' అనే అంశంపై జరుగుతున్న రెండ్రోజుల జాతీయ సదస్సులో మొదటి రోజు ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ ఎకనామిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ప్రొఫెసర్ ముత్యంరెడ్డి ఆర్థిక విధానాల్లో సోషలిజం, మార్కెట్ ఎకానమీ మధ్య వ్యత్యాసం, వాటి ప్రయోజనాలు, మౌలిక భేదాలు, సామాజిక సామాన్య అభివృద్ధి గురించి తెలిపారు. అదేవిధంగా నాగార్జున విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ధనిక రాష్ట్రమే కాని నేటి యువత అసమర్థత కారనంగా రాష్ట్ర ఆర్థిక స్థితి దిగజారుతుందన్నారు. యువత ఆర్థిక కార్యకలాపాల్లో పాల్గొని రాష్ట్ర ఆదాయ మార్గాన్ని పెంచే విధంగా ఆలోచించాలని సూచించారు. అదే విధంగా ప్రొఫెసర్ పున్నయ్య మాట్లాడుతూ విద్యారంగానికి ప్రభుత్వం మరిన్ని నిధులు కేటాయించాలన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్స్ ఇంద్రకాత్, ఎస్.రాములు, డాక్టర్ నరేశ్, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ పూర్తయ్యే వరకు గ్రూప్స్ ఫలితాలు నిలిపివేయాలి : శ్రీను

నల్లగొండలో దీక్షలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నేతలు

నల్లగొండ, మార్చి 17 : ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చట్టం రూపు దాల్చే వరకు తెలంగాణలో గ్రూప్స్ ఉద్యోగ ఫలితాలను నిలిపివేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు బకరం శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పట్టణంలో చేపట్టిన దీక్షలు సోమవారం నాటికి ఏడు రోజులు కాగా శ్రీను దీక్షలో పాల్గొని మాట్లాడారు. రిజర్వేషన్లపై అసెంబ్లీలో చట్టం చేయకుండానే గ్రూప్స్ ఫలితాలు విడుదల చేస్తూ మాదిగ ఉపకులాలకు సీఎం రేవంత్ అన్యాయం చేస్తున్నాడని ఆరోపించారు. ఈ దీక్షలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు ఇరిగి శ్రీశైలం, మహిళా అధ్యక్షురాలు కురుపాటి కమలమ్మ, వీహెచ్‌పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పెరిక శ్రీనివాస్, రణవీర్, మల్లేపల్లి రాంబాబు, మాసారం వెంకన్న, జయకుమార్, గిరి పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలి : నరేశ్ మాదిగ

శాలిగౌరారం, మార్చి 17: ప్రభుత్వ ఉద్యోగాలన్నీ ఎస్సీ వర్గీకరణ ప్రకారం నియామకాలు చేపట్టాలని ఎమ్మార్పీస్ రాష్ట్ర అధ్యక్షుడు గోవింద్ నరేశ్‌మాదిగ అన్నారు. మండల కేంద్రంలో ఐదు రోజులుగా ఎమ్మార్పీస్ అధ్వర్యంలో చేపడుతున్న నిరాహార దీక్షకు సోమవారం ఆయన సంఘీభావం తెలిపి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ఇన్‌చార్జి బోడ సునీల్, అంబేద్కర్, బట్ట శ్రీను, బట్ట సైదులు, సోమయ్య, శ్రీను, మామిడి రమేశ్, అరవింద్, తిరుమలేశ్ ఉన్నారు

ఉపాధి హామీలో ఎన్ఎంఎంఎస్ విధానాన్ని రద్దు చేయాలి : ఐలయ్య

సమావేశంలో మాట్లాడుతున్న ఐలయ్య

మాల్, మార్చి 17 : ఉపాధి హామీలో ఎన్ఎంఎంఎస్ విధానాన్ని రద్దు చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య అన్నారు. చింతపల్లి మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో సోమవారం కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కూలీలకు వేతనం పెంచి 15రోజులకు ఒకసారి ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో కంబాలపల్లి ఆనంద్, ఉడుకుండ్ల రాములు, పోలె యాదయ్య, కృష్ణయ్య, వెంకటయ్య, యాదయ్య, ముత్తమ్మ, రాములు, లాలయ్య ఉన్నారు.

ఇంటర్మీడియట్ పరీక్షలో ఒకరు డీబార్

రామగిరి, మార్చి 17: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం వార్షిక పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతున్న విద్యార్థిని అధికారులు డీబార్ చేశారు. నల్లగొండ జిల్లా నాంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని సోమవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రత్యేక అధికారుల బృందం తనిఖీ చేసింది. ఆ సమయంలో ఒక విద్యార్థి కాపీయింగ్ చేస్తుండగా పట్టుకుని డీబార్ చేసినట్లు డీఐఈవో దస్రూనాయక్ తెలిపారు. పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 15,316 మంది విద్యార్థులకుగాను 675మంది గైర్హాజరైనట్లు చెప్పారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి : డీఈఓ

రామగిరి, మార్చి 17: పదో తరగతి విద్యార్థులకు ఈనెల 21 నుంచి ఏప్రిల్ 4 వరకు జరిగే వార్షిక పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు డీఈఓ భిక్షపతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి పటిష్టంగా నిర్వహణ చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా 18,666 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవుతుండగా 105పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల జాబితాను విద్యార్థులు, తల్లిదండ్రుల కోరిక మేరకు విడుదల చేసినట్లు తెలిపారు.

ఏజీపీగా చిన్నవీరయ్య

ఉన్నం చిన్నవీరయ్య

నిడమనూరు, మార్చి 17 : మండల కేంద్రంలోని నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రభుత్వ సహాయ న్యాయవాది (ఏజీపీ)గా ఉన్నం చిన్నవీరయ్యను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొంత కాలంగా నిడమనూరు జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో ఇన్‌చార్జి ఏజీపీగా విధులు నిర్వర్తిస్తున్న వీరయ్యను ప్రభుత్వం ప్రభుత్వ సహాయ న్యాయవాదిగా నియమించడంతో సోమవారం బాధ్యతలు చేపట్టారు.

నేడు రేషన్ డీలర్లతో సమావేశం

చందంపేట, మార్చి 17 : మండల రేషన్ డీలర్లతో స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో నేడు సమావేశం నిర్వహించనున్నట్లు తాసీల్దార్